# తక్కువ ఖర్చుతోనే చైనాలో ఎంబీబీఎస్ పూర్తి

సిటీబ్యూరో,న్యూస్‌లైన్: అతితక్కువ ఖర్చుతో వైద్యవిద్యను పూర్తి చేసే అవకాశం చైనాలోని లియనింగ్ మెడికల్ యూనివర్సిటీ కల్పిస్తోంది. నాణ్యమైన విద్యా ప్రమాణాలు, అత్యుత్తమ బోధన సిబ్బంది, ఆధుని క సౌకర్యాలు, సమకూర్చి వైద్య విద్యలో శిక్షణ ఇస్తున్నట్లు ఆ యూనివర్సిటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎల్‌వీ గంగ్ తెలిపారు. శుక్రవారం హోటల్ తాజ్‌డెక్కన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంసీఐ గుర్తింపు పొందిన తమ వర్సిటీలో సెమిస్టర్‌కు కేవలం రూ.99 వేల చొప్పున చెల్లించి ఎంబీబీఎస్ పూర్తి చేసే అవకాశం ఉందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు జూబ్లీహిల్స్‌లోని మెడికో అబ్రాడ్ సంస్థ నిర్వహకులను సంప్రదించాలని సూచించారు.